# మండలంలోని హాస్టల్స్ పరిశీలన

**- ఎన్.శంకర్మండల విద్యాధికారి,**









**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట కలెక్టర్ గారి ఆదేశం మేరకు శనివారం రోజున సదాశివపేట మండలంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ రెసిడెన్షియల్, కేజీబీవీ,మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల హాస్టళ్లను సదాశివపేట మండల స్పెషల్ ఆఫీసర్ అంబదాస్,ఎంపీడీవో లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శివాజీ లతో కలిసి పరిశీలించడం జరిగిందని మండల విద్యాధికా రి ఎన్.శంకర్ తెలిపారు.హాస్టల్లో ఉన్న భవనాల పైకప్పులను,తరగతి గదులను,వంట గదిని, ఆర్వో ప్లాంట్స్ లను, శౌచాలయాలను మరియు పాఠశాలల పరిసరాలను పరిశీలన చేయడం జరిగిందని మండల విద్యాధికారి తెలిపారు.మండల స్పెషల్ ఆఫీసర్ అంబాదాస్ హాస్టల్ వార్డెన్ లకు,ఎస్. ఓలకు తగ్గు సూచ నలు చేస్తూఏ విధమైన ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లయితే, సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయడా నికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి 20**
చౌట్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలుసాంప్రదాయ పూల పండుగగా గుర్తింపు పొందిన బతుకమ్మ వేడుకలు చౌట్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది అందరూ సమిష్టిగా పాల్గొని ఈ పూల పండుగను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రాంగణం పూలతో కళకళలాడగా, విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మలు అలంకరించి సమిష్టి నృత్యాలు చేస్తూ పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అనురాధ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక



వైభవానికి ప్రతీక అని, విద్యార్థులు ఇలాంటి సాంప్రదాయ వేడుకల్లో పాల్గొనడం ద్వారా మన సంప్రదాయాలను సజీవంగా ఉంచగలమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బతుకమ్మ ఉత్సవాల వెనుక ఉన్న చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రకృతి పరిరక్షణలో పూల పండుగ



స్థానం ప్రత్యేకమని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి రమాదేవి విజయలక్ష్మి కవితరవీందర్ కవిత లలితా దేవి విజయ అరుణ మల్లేశం చంద్ర శేఖర్ రవీందర్ సూర్యారావు రాజు తోపాటుతోపాటు తదితరులు

## ముదిమాణిక్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ మాధవ రెడ్డి నిర్వహించారు

**(వాస్తవ తెలంగాణ ప్రతినిధి పుల్కల్)**
పుల్కల్ మండల పరిధిలోని ముదిమాణిక్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు ప్రధాన ఉపాధ్యాయులు మాధవరెడ్డి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు ,విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి ప్రతిరోజు ఉదయం తల్లిదండ్రులు పిల్లలకు పుస్తకాలను చేత ఇచ్చి ఉదయం ఏడు గంటల వరకు ప్రతిరోజు చదివించగలరని ఉపాధ్యాయులు తెలిపారు ఇకనుంచి అలాగే దసరా పండగ సెలవులలో పది రోజులపాటు పిల్లలను ఎక్కడికి ఇంటి నుండి బయటకు పంపవద్దు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు తెలియజేస్తున్నారు, ఇట్టి విషయాన్ని అలాగే మీరు ఎప్పుడైనా పిల్లల ముందట బూతు మాటలు గాని భార్య భర్తలు గాని గొడవ పడకూడదు



ఎందుకంటే తల్లిదండ్రులను చూసిన కొద్ది రోజుల తర్వాత పిల్లలు ఇలా నేర్చుకుంటారని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు తెలిపారు, పిల్లలకు వారి ముందట ఎలాంటి చెడు మాటలు మాట్లాడకూడదు ఏదైనా ఉంటే పిల్లలు స్కూల్కు గాని లేదా బయటకు వెళ్ళినప్పుడు తల్లిదండ్రులు నాలుగు గోడల మధ్యలో మాట్లాడుకోవాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు తెలిపారు , ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ మాధవరెడ్డి ఉపాధ్యాయులు అజిత్ ,ప్రసాద్, శ్రావణ్ కుమార్, కిషన్ ,అశోక్ ,సయ్యద్, యూసుఫ్, ఆనందం ,శ్రీనివాస్ గౌడ్ ,శ్రీమతి లావణ్య, సరస్వతి , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు,

## నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుంది : డీఎస్పీ నరేందర్ గౌడ్

**- అవార్డులు ఇచ్చి అభినందించిన: డి.ఎస్.పి**

**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషనులలో కోర్టు కేసులకు సంబంధించి పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది పలు కారణాల వల్ల పెండింగ్ లో ఉన్న కేసులను లోక్ అదాలత్ లో వేగవంతంగా పరిష్కరించడానికి కోర్టుకు అవసరమైన పత్రాలు సరైన సమయంలో అందించి న్యాయ ప్రక్రియ కొనసాగించ డంలో కానిస్టేబుల్ ల్లు చేసిన కోర్టు కానిస్టేబుల్ ల్లు 1. తూప్రాన్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ నాగరాజ్, నార్సింగ్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ సాయిబాబా, నర్సాపూర్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ హరిబాబు, లను తూప్రాన్ డిఎస్పి



నరేందర్ గౌడ్ ప్రత్యేకంగా అభినందిస్తూ అవార్డులు, రివార్డులతో సత్కరించరు, డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది వారి కృషి, నిబద్ధతతో పనిచేస్తే భవిష్యత్తులో మంచి గుర్తింపు



లభిస్తుందని ఇలా నిబద్ధతతో పని చేసే వారికి మా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో తూప్రాన్ సీఐ రంగా కృష్ణ, రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానంలి



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
తూప్రాన్ మండల%శీ% లో ఉత్తమ స్థాయి ఉపాధ్యాయులను శనివారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఇ.ఓ ఎల్లయ్య, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పార్వతి సత్యనారాయణ పాల్గొని ఉపాధ్యాయులకు సన్మాన పత్రం, మెమెంటో, శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, సమాజాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చూపుతున్న కృషి ప్రశంసనీయమని ప్రముఖులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన ఉత్తమ



ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలు అందించి సన్మాన పత్రాలను అందజేశారు. మండలంలో సన్మాన గ్రహీతల వివరాలు ఇలా ఉన్నాయి. 1 ప్రధానోపాధ్యాయుడు జెడ్పిహెచ్ఎస్ (గర్ల్స్) తూప్రాన్, 2.బి. ఉమాదేవి జూనియర్ లెక్చరర్ , 3. జి. సిద్ది రాములుస్కూల్ అసిస్టెంట్ 4.పి. చంద్రయ్య స్కూల్ అసిస్టెంట్ 5 .ఎస్. లక్ష్మి స్కూల్ అసిస్టెంట్ 6.పి. పరమేశ్వర చారి స్కూల్ అసిస్టెంట్ 7 .టి. మమత స్కూల్ అసిస్టెంట్ 8. ఎం. యాదగిరిస్కూల్ అసిస్టెంట్ 9.జి. కృష్ణ స్కూల్ అసిస్టెంట్ 10. వి . వెంకట నటరాజు అసిస్టెంట్ 11 .జి. హన్మంత్ రెడ్డిస్కూల్ అసిస్టెం ట్ 12.పి. రామ చంద్రంపీజీటీ13. తహెరా బేగంపీజీటీ 14.ఎస్. జ్యోతిస్కూల్ అసిస్టెంట్ 15.ఎ. స్వేథ కుమారి స్కూల్ అసిస్టెం ట్ 16.పి. శివరంజినిపీజీటీ 17సుజాతప్రధానోపాధ్యాయు రాలు 18.కె. మంగమ్మ ఎస్జిటి ఎం.పి.పి.ఎస్ 19. మెన్హాజుద్దీనఎస్జిటి ఎం.పి.పి.ఎస్ 20.కె. సురేం దర్ రావుఎస్జిటి 21.టి. ప్రవీణ్ఎస్జిటి 22.వి. విజయఎస్జిటి24.టి. సునీతఎస్జిటి 25ఎ. శ్రీధర్ఎస్జిటి (ఆర్పి)26.కె. జ్యోతి ఎస్జిటి 27.పి. భాను చంద్ర్ ఎస్జిటి 28.కె. అనితఎస్జిటి31.బి.నరేందర్ఎస్జిటి..పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించారు. దీనితో సన్మాన గ్రహీతలపై మరింత బాధ్యత పెరిగి విద్యార్థులకు మరింత అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత హెడ్మాస్టర్ వెంకట మధుసూదన్ రావు, చంద్రారెడ్డి,హెడ్మాస్టర్లు,ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ వరం లాంటిది

**- మాజీ ఉపసర్పంచ్ ఆకుల రవి**



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** పెద్దపెద్ద ఆసుపత్రులలో చికిత్స చేయించుకుని ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న ప్రతి పేదవారికి సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప వరం లాంటిదని అవసరమైన ప్రతి ఒక్కరు లబ్ది పొందాలని కాంగ్రెస్ నాయకులు ఘణపూర్ మాజీ ఉప సర్పంచ్ ఆకుల రవి అన్నారు, తూప్రాన్ మండలం ఘణపూర్ గ్రామానికి చెందిన జంగం మల్లేష్ కు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన పంపిణీ చేశారు, వారు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల చికిత్స చేయించుకున్నటువంటి వారు సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో జింక మల్లేష్, దొడ్ల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడిని తీర్చిన

**- కుమ్మరి లింగయ్య నా గ్రామానికి ఎల్లవేళలా సేవలందిస్తానంటున్న కుమ్మరి లింగయ్య**







**పుల్కల్//వాస్తవ తెలంగాణ న్యూస్ 20**సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని పెద్దరెడ్డిపేట గ్రామంలో గత నాలుగు నెలల నుండి ఐదు సింగిల్ ఫేస్ మోటర్లు నడవకపోవడంతో ప్రజలకు తీవ్ర నీటి ఎదడి ఏర్పడింది. ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ సెక్రటరీ గారికి తెలియజేయడంతో పంచాయతీ డబ్బులు లేవు కావున రిపేరింగ్ చేయడం నావల్ల కాదు అని అనడంతో అక్కడున్న కాలనీవాసులు మన ప్రియతమ నేత కుమ్మరి లింగయ్య పెద్దరామాస్య, బతుకమ్మ,దసరా, పండుగలు వస్తున్నాయి . మాకు కాలనీ వాసులకు నీటి సమస్య ఎక్కువగా ఉంటుంది అని తెలియజేయడంతో మన లింగయ్య గారు వెంటనే చొరవ చూపి గ్రామ ప్రజలకు ఇబ్బంది రాకుండా ఉండాలని తన సొంత డబ్బులతో కాలిపోయిన మూడు మోటార్లను రిపేరింగ్ అలాగే రెండు నూతన స్టాటర్స్ ,తెప్పించి కాలనీ వాసుల నీటి ఎద్దడిని తీర్చిడం జరిగింది . కుమ్మరి లింగయ్య పెద్దరెడ్డిపేట గ్రామ మహిళలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎర్ర మల్లేశం, కూనదొడ్డిప్రభు మల్లేశం .బక్కయ్య పెద్ద గొల్ల మల్లేశం,రాములు, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు

# శంకర్ పల్లి లో ఘనంగా జైపాల్ (కురుమ) జన్మదిన వేడుకలు




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో ని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో సీనియర్ కాంగ్రెస్ నేత జైపాల్ కుర్మా ( జైలు) జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకల్లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తనయుడు, మొయినాబాద్ మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్ తో పాటు మండల మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు జైపాల్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మాజీ సర్పంచ్ వై. ప్రకాష్ గుప్తా, శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, సింగాపురం మాజీ సర్పంచ్ విట్టలయ్య, గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్, శంకర్ పల్లి టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు విజయ్ కుమార్, అంబేద్కర్ అవార్డు గ్రహీత తొండ యాదయ్య, మిర్జాగూడ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కోటికే రాజు, శంకర్ పల్లి ఏఎంసి డైరెక్టర్ ఎండి. సర్ తాజ్, శంకర్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎం డి. జిలాని పాషా, వివిధ పార్టీల పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమానికి బయలుదేరిన చెన్నూర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్

**- జెండా ఊపి బస్సును ప్రారంభించిన చెన్నూరు మండల అధ్యక్షుడు దుర్గం ప్రమోద్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20. (వాస్తవ తెలంగాణ న్యూస్) :**చెన్నూర్ మండల ఫోటోగ్రాఫర్స్ బలగంచెన్నూర్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19, 20, 21, తేదీలలో హైదరాబాదులో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమానికి చెన్నూరు మండల అసోసియేషన్ అధ్యక్షులు దుర్గం ప్రమోద్ ఆధ్వర్యంలో చెన్నూరు మండలంలోని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్, 40మంది హైదరాబాద్ బయలుదేరారు.

# ట్రావెల్స్ బస్ ఓనర్స్ అసోసియేషన్ సమావేశం: సమస్యల పరిష్కారానికి హామీ








**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద తెలంగాణ టూర్స్, ట్రావెల్స్ బస్ ఓనర్స్ అసోసియేషన్ సభ అధ్యక్షత వరకుమార్ నిర్వహించగా జిల్లా సభ్యత్వ నమోదు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, బస్ ఓనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను విని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అసోసియేషన్ సభ్యులు ఐక్యంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో కార్యదర్శి నర్సింహారెడ్డి, ఆర్గనైజర్ సోమయ్య, సలహాదారుడు రాజు, జిల్లా కన్వీనర్ రమణా రెడ్డి జిల్లా అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీ న్యూస్ పాత్రికేయులు ఎడ్ల రంజిత్ కుమార్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (వాస్తవ తెలంగాణ)** కూకట్ పల్లీ భాగ్య నగర్ లో శనివారం టీ న్యూస్ ఛానల్లో సిటీ ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న ఎడ్ల రంజిత్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించరు ఏడ్ల రంజిత్ కుమార్ జన్మదినం సందర్భంగా సహాపాత్రికేయులు కూకట్ పల్లి ఆంధ్రప్రభ జోన్ ఇన్చార్జి దాసరి రాహుల్ ప్రదీప్, తెల్ల హరికృష్ణ సహపాత్రికేయులతో కలిసి రంజిత్ కుమార్ ను శాలువాతో సత్కరించి, పూల బొకే అందించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అన సంతర్పణ కార్యక్రమం నిర్వహించరు. ఈ సందర్భంగా సహపాత్రికేయులు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా వెలికి తీసి ప్రజల మనసులను ఆకట్టుకునే విధంగా చిత్రీకరిస్తాడని అన్నారు. టీ న్యూస్ ఛానల్లో అంచలంచలుగా ఎదుగుతూ ఉన్నత పదవులను అధిరోహించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు నజీర్ బుల్లెట్ రవి, నడిపోల్ల రవీందర్, పంతం వెంకటేష్ పటేల్, మణి శంకర్ నాయుడు, ఇప్ప రాకేష్ పటేల్, కుల్ల రాజు పటేల్, శ్యాం సుందర్ పటేల్, రెహమాన్, భాను, బలరాం, శ్రీను, కాసాని రంజిత్, సైదులు, అనిల్, కోటేశ్వర్, శైలజ తదితరులు పాల్గొన్నారు.?

## పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు





**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి 21**సంగారెడ్డి జిల్లా పుల్కల్ చౌటకూర్ మండల లోని ఆయా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో దసరా సెలవులు నేపథ్యంలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థినులు వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మను పాఠశాలలో ఆవరణలో ఉంచి ఆటపాటల తో సంబరాలు నిర్వహించారు అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

## గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- హరి, ఎక్సైజ్ సీఐ చెన్నూర్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 20. (వాస్తవ తెలంగాణ న్యూస్) :** నిషేధిత గుడుంబా తయారీపై బెల్లం అమ్మకాలపై కఠిన చర్యలు తప్పవని చెన్నూరు ఎక్సైజ్ సీఐ హరి పేర్కొన్నారు. శనివారం రోజున కోటపల్లి మండలంలోని సిర్సా, ఆల్గామా గ్రామాల్లో టాస్క్ ఫోర్స్, ఎక్సైజ్ సిబ్బంది గుడుంబా స్థావరాలపై సామూహిక దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో గుడుంబా తయారు చేస్తున్న సిర్సా గ్రామానికి చెందిన ఆరె మహదేవ్, తిరుపతిలతో పాటు మరో ఆరుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని, 23 లీటర్ల గుడుంబా, 19వందల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. గుడుంబా తయారీపై బెల్లం అమ్మకాలపై గంజాయి వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ఈ సంవత్సరంలో 2వందల 34కేసులు నమోదు చేసి 179మందిని బైండోవర్ చేయడంతో పాటు పలువురిపై పీడి యాక్టు అమలు చేశామని, నాటు సారా అమ్మిన రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ హరి హెచ్చరించారు.

## కనకదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లీ సెప్టెంబర్ 20 (వాస్తవ తెలంగాణ)**విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో కూకట్ పల్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఆయన, దేవి దర్శనం చేసుకుని నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం దుర్గామాతను ప్రార్థించారు.ఆలయ అధికారులు ఎమ్మెల్యేకు సాంప్రదాయ పూర్వక స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కనకదుర్గమ్మ ఆలయ దర్శనం ఎప్పుడూ ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుంది. అమ్మ ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం రావాలని అమ్మవారిని వేడుకున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ ఆరోరా, స్థానిక నాయకులు, పాల్గొన్నారు

## మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. శనివారం కళాశాలను సందర్శించిన ఆయన, 1000 మంది విద్యార్థులకు సరిపడా హాస్టల్, డైనింగ్ హాల్ ఏర్పాటుకు డిజైన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి నిధులు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగ ప్రత్యేకం








**వెల్దుర్తి మండలం సెప్టెంబర్ 20 వాస్తవ తెలంగాణ** తెలంగాణలో సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేకత నిలుస్తుంది. ఆడపిల్లలు, ఆడపడుచులు మహిళలు బతుకమ్మ పండుగను తొమ్మిది రోజులపాటు ఘనంగా జరుపుకుంటారు. ఈ క్రమంలో శనివారం వెల్దుర్తి మండల కేంద్రంలోని భాష్యం విద్యా మందిర్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. చిన్నారులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. తెలంగాణ జిల్లాల్లోని ప్రతి పట్టణం పల్లెల్లోజరగనున్న బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని ఉత్సవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ముందస్తు సంబరాలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ సంబరాల వేడుకల నిర్వహణపై స్థానికులు విద్యార్థులను అభినందించారు . ఈ సందర్భంగా విద్యార్థుల ఆట,పాటలు అలరించాయి. ఈ ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ నరేష్,ఇంచార్జ్ జాస్మిని లత వాసంతి జ్ఞానేశ్వరి వర్ష శుభశ్రీ స్వాతి మానస శిరీష సంధ్యారాణి, భావన, భవాని, షబానా నాగలక్ష్మి శ్రావ్య సమంత నిహారిక కీర్తన ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు

## పెన్షన్ పెంచే వరకు కథలంకాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదలం

**- ఎమ్మార్పీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎరుపుల పరమేష్ మాదిగ డిమాండ్.**



**మాసాయిపేట మండలం సెప్టెంబర్ 20. వాస్తవ తెలంగాణ** మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం రోజున మాసాయిపేట్ గ్రామపంచాయతీ లొ వికలాంగుల వితంతుల ఒంటరి మహిళల బీడీ కార్మికులు పెన్షన్ పెంపు కొరకు గ్రామ సెక్రటరీ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. దీనికి ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల పరమేష్ మాదిగ ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి ముక్క వినోద్ మాదిగమాసాయిపేట మండల అధ్యక్షుడు మొగలిగుండ్ల ప్రభాకర్ మాదిగ మాసాయిపేట మండల ప్రధాన కార్యదర్శి దొంతి స్వామమాదిగ మసాయిపేట్ మండల కార్యదర్శి చిన్నోళ్ల భాస్కర్ మాదిగనాగులపల్లి బాబు మాదిగ పాల్గొన్నారు.?

## రాజకీయాలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ పంపిణీ

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**శనివారం చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల నవాబ్ పేట్ శంకర్ పల్లి, షాబాద్ మరియు మొయినాబాద్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూపాయలు 65,67,000/- (రూపాయలు అరవైఐదులక్షల అరవై ఏడువేలు) విలువ గల 145 చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేశారు. రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి ద్వారా పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. పేద ప్రజల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ ఆసరగా నిలుస్తూ, కార్పొరేట్ వైద్యం అందిస్తూ ఎంతో తోడ్పాటునందిస్తుందన్నారు. అనారోగ్యానికి గురైన పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి నాయకులు చేకూర్త గోపాల్ రెడ్డి, శంకర్ పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, టంగుటూరు మాజీ సర్పంచ్ గోపాల్, శంకర్ పల్లి పిఏసిఎస్ డైరెక్టర్కాడిగారి రాజశేఖర్ రెడ్డి, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో మేడ్చల్ మున్సిపాలిటీ ముట్టడిచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ** మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు మేడ్చల్ మున్సిపల్ లో మార్పస్ ఆధ్వర్యంలో వికలాంగుల రూ 6000/- పెంచాలని మరియు వృద్దులు ,వితంతువులు, ఒంటరి మహిళలు ,నేత, గీత, బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు రూ 4000/- పెంచాలని, పూర్తి కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 /-ఇవ్వాలని అలాగే దరఖాస్తు చేసుకున్న వారికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తు మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ గారికీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది... ఈ యొక్క కార్యక్రమంలో మార్పస్ మేడ్చల్ ఇంచార్జ డబిల్ పురం పరశురాం మాదిగ ఎరువలి బాల్ నరసింహ మాదిగ , జీడిపల్లి రామకృష్ణ మల్లేష్. శ్రీను ధీరజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## క్రైమ్ నేరాలపై రివ్యూ సమావేశం నిర్వహించిన: డీఎస్పీ నరేందర్ గౌడ్



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్:** తూప్రాన్ డిఎస్పి సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లకు సంబంధించిన నేరాలపై సిఐలు, ఎస్సైలతో సమీక్ష సమావేశం నిర్వహించారు, తూప్రాన్ డిఎస్పీ మాట్లాడుతూ విచారణలో ఉన్న కేసులు, నా న్యాయస్థానాల్లో పెండింగ్లో ఉన్న కేసులు, నాన్ బెయిలబుల్ వారెంట్లోను ఎప్పటికప్పుడు తగ్గించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు, ముఖ్యంగా ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, గంజాయి, జూదం మరియు చట్టవ్యతిరేకత కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఇప్పటికప్పుడు నిగా ఉంచాలని, ఇలాంటి చెడ్డ వ్యతిరేకత కార్యక్రమాలకు పాల్పడే వారికి సీసీ కెమెరాలు ఇంతగానో ఉపయోగపడతాయి అన్నారు, ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఇక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు తీసుకోవలసిన చర్యలను తెలియజేశారు, ఈ సమావేశంలో సిఐలు రంగా కృష్ణ, వెంకట రాజా గౌడ్, జాన్ రెడ్డి, ఎస్సైలు పాల్గొన్నార

## ముత్తంగి అద్వైత పాఠశాలలో బతుకమ్మ, విజయదశమి సంబరాలులి

**- విద్యార్థినీలతో ఆడి పాడిన టీచర్స్**



**పఠాన్ చెరువు వస్తావా తెలంగాణ న్యూస్ :**సంగారెడ్డి జిల్లాపఠాన్ చెరువు: తెలంగాణలో బతుకమ్మ సంబురాలు షురూ అయ్యాయి. విద్యాసంస్థలకు ఈ నెల 22 నుంచి దసరా పండుగ సెలవులు ఇస్తున్నందున పాఠశాలలో, ముందస్తుగా బతుకమ్మలను చేశారు. విద్యార్థినీలతో కలిసి టీచర్స్ సంబురాల్లో పాల్గొన్నారు. స్కూల్లోని అమ్మాయిలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గ్రౌండ్లో ఆటపాటలతో సంబురాలు చేసుకున్నారు. బతుకమ్మల చుట్టు తిరుగుతూ ఆడిపాడారు. ఇందులో భాగంగా బుధవారం ముత్తంగి అద్వైత స్కూల్ లో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీలతో,ప్రిన్సిపల్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్,ఎం ప్రశాంత్ కుమార్ విద్యార్థినీలతో కలిసి పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృంద విద్యార్థినిలు పాల్గొన్నారు

